జనసంద్రం నడుమ శోభాయాత్ర

బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం వడ్డిస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

శోభాయాత్రగా వస్తున్న బడంగ్‌పేట గణనాథుడు

బడంగ్‌పేట : జన సంద్రం నడుమ బాలాపూర్ గణనాథుని శోభాయాత్ర కొనసాగింది. మంగళవారం ఉదయం 5: 30 గంటలకు పూజలు చేశారు. 10 :35 గంటలకు లడ్డూ వేలం పాటను ప్రారంభించారు.చాంద్రాయణ గుట్ట, పలక్‌నుమా, శాలిబండ, చార్మినార్, అఫ్జల్‌గంజ్, మోహింజాహి మార్కెట్, నాంపల్లి మీదగా హుస్సేన్‌సాగర్‌కు తరలించారు. బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

బాలాపూర్ గణనాథునికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు..

బాలాపూర్ గణనాథునికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలోని బాలాపూర్ గణనాథుడి లడ్డూకు మంచి పేరు ప్రతిష్టలు రావడం గర్వంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

భారీ పోలీస్ బందోబస్తు..

భారీ పోలీస్ బందోబస్తుతో సీసీ కెమెరాలు, నిఘా విభాగాలను పట్టిష్టం చేశారు. డీసీపీ సునితా రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది బందోబస్తులో ఉన్నారు. డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు పాతనగరం దాటించే వారకు అప్రమత్తంగా ఉంటారు.

బడంగ్‌పేట : బడంగ్‌పేట గణనాథుని లడ్డూ ను రూ.11.90 లక్షలకు గౌర సత్తయ్య దక్కించుకున్నారు. వీరాంజనేయ భక్త సమాజంలో ఆధ్వర్యంలో లడ్డూ వేలంను ప్రారంభించారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి బీమిడి స్వప్న జంగారెడ్డి, శోభాఆనంద్ రెడ్డి, రాళ్లగూడెం సంతోషీ శ్రీనివాస్ రెడ్డి, నడికూడ యాదగిరి, గుర్ర మల్లారెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, నరేశ్ రెడ్డి నాయకులు గట్టు మైహిపాల్, కర్రె మల్వంత్, చిత్రం శ్రీను, గట్టు బాలకృష్ణ పాల్గొన్నారు.

బాలాపూర్ లడ్డూ రూ.30.01 లక్షలు

బాలాపూర్ గణనాథుని లడ్డూను మాజీ కో –ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి రూ.30 లక్షల 1000లకు దక్కించుకున్నారు. శంకర్ రెడ్డి ప్రణిత్ రెడ్డిల మధ్యన వేలం పాట రసవత్తరంగా మారింది. గతేడాది బాలాపూర్ లడ్డూను దక్కించుకున్న దాసరి దయానంద్ రెడ్డి లడ్డూ వేలం డబ్బులను ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి కి అందజేయడంతో ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు.

ప్రధానికి అందజేయాలన్నది నా కోరిక..

బాలాపూర్ లడ్డూను ప్రధాని మోదీకి అందజేస్తానని శంకర్ రెడ్డి అన్నారు. ఈ సారి దక్కించుకోవాలని గణనాథుని వేడుకున్నానన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణనాథుడు

సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌లో ..

ఎల్బీనగర్ : గణనాథుల నిమజ్జన కార్యక్రమం ఉదయం నుంచి సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌లో సాగింది. సోమవారం వరకు మొత్తం 2968 విగ్రహాలు నిమజ్జనం కాగా.. మంగళవారం రాత్రి 10 గంటల వరకు 261 విగ్రహాలు నిమజ్జనమయ్యా యి. మండప నిర్వాహకులు గణనాథులను శంకేశ్వర్ బజార్ గూండా బండ్‌పైకి తెచ్చి నిమజ్జనం అనంతరం సరూర్‌నగర్ గూండా వెలుపలికి వెళ్లేలా వన్‌వే ఏర్పాటు చేశారు.

సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద..

సూర్య నగర్ కాలనీలోని శ్రీ భవానీసమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం నందు ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వరస్వామి నిమజ్జనం సందర్భంగా.. లడ్డూను వేలం పాటలో ఎం.నాగిరెడ్డి, కలశం పురుషోత్తం రెడ్డి, స్వామివారి పట్టువస్త్రాలు చంద్రశేఖర్ దంపతులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో గడ్డం రామాంజిరెడ్డి, సంతోష్ రెడ్డి, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు. - హయత్‌నగర్

శృంగేరీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి చేతిలోని లడ్డును రూ. 1.81 లక్షలకు దక్కించుకున్న నాగోలు వాసి సాయికిరణ్ - ఎల్బీనగర్

విజయశ్రీకాలనీలో వినాయకుడి లడ్డును రూ. 91, 116 వేలకు కాసర్ల వెంకట కృష్ణారెడ్డి, అరుణ దంపతులు దక్కించుకున్నారు. కాలనీ అధ్యక్షుడు జొన్నాడ మోహన్‌రెడ్డి, కార్యదర్శి మార్గం రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి పాల్గొన్నారు. - మన్సూరాబాద్

వాసవి బృందావన్ అపార్ట్‌మెంట్ రాగాల ఎన్‌క్లేవ్ ఆధ్వర్యంలో గణనాథుడి లడ్డును కనుకుర్తి పద్మావతి దంపతులు వేలం పాటలో రూ.1, 13,456లకు దక్కించుకున్నారు. - ఆర్కేపురం

లక్ష్మి నగర్ కాలనీలోని సాయి బాబా ఆలయంలోని వినాయకుడి మొదటి లడ్డును కల్యాణి చంద్రశేఖర్ రూ. లక్షా 10 వేలకు దిక్కించుకోగా, రెండో లడ్డును కృష్ణస్వామి రూ.76 వేలు, మూడో లడ్డును శశికిరణ్ రూ.11 వేలకు దక్కించుకున్నారు. - సైదాబాద్

కరణ్‌బాగ్ కాలనీ గణేశ్ ఉత్సవ సమితి లడ్డును రూ.లక్షా 35 వేలకు దక్కించుకొన్న మాణిలా శాంతి ఫీల్లింగ్ స్టేషన్ పులిమేటి పూజ - సైదాబాద్

రూ.11.90 లక్షలు

బడంగ్‌పేట గణనాథుని లడ్డూను రూ.11.90 లక్షలకు దక్కించుకున్న గౌర సత్తయ్య. – బడంగ్‌పేట, సెప్టెంబర్ 17

న్యూ నాగోలు కాలనీ, యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను వేలంలో రూ.6.81 లక్షలకు దక్కించుకున్న రావి రవి ప్రతాప్ రెడ్డి. – ఎల్బీనగర్

కందుకూరు, ముచ్చర్లలో లడ్డూను లక్షా 46వేలకు కైవసం చేసుకున్న మహేందర్

పులిమామిడిలో 4లక్షల 45వేలకు లడ్డూ కైవసం చేసుకున్న దామోదర్‌గౌడ్

కొత్తగూడలో రూ. 84వేలకు లడ్డూ కైవసం చేసుకున్న ఆనంద్ గుప్తా

త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో లడ్డూను రూ.100 కూపన్‌తో పొందిన సందీప్‌రెడ్డి

ఫ్రెండ్స్ కాలనీలో



మూసారాంబాగ్ యువశక్తి అసోసియేషన్ సభ్యులు

దిల్‌సుఖ్‌నగర్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వినాయక మండపంలో..

ఎల్బీనగర్‌లోని శ్రీనివాస కాలనీలో యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు చేసిన నాయకులు ఏర్పుల గాల య్య, మల్లేశ్ గౌడ్, పట్నాల విశేశ్వర్‌రావు, సంపత్, మల్లెపాక యాదగిరి - ఎల్బీ నగర్

అన్ని హంగులతో ఫోర్త్ సిటీ ఏర్పాటు

కందుకూరు, సెప్టెంబర్ 17 : ప్రభుత్వం అన్ని హంగులతో బేగరికంచేలో ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి తెలిపారు. పనులకు త్వరలో శ్రీకారం చుడుతుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగుజంగారెడ్డి ఆయనను కలిశారు. ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఫోర్త్ సిటీలో విద్య, వైద్యం, మెట్రో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహరెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఢిల్లి శ్రీధర్ ముదిరాజ్ ,క్రిష్ణనాయక్,అచ్చానాయక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

హాష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

మన్సూరాబాద్, సెప్టెంబర్ 17: హాష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిస్సా, కోరపుట్, దేవసాహి కాలనీకి చెందిన గాసిరాం కాసిరాం పంగి పండ్ల వ్యాపారి. ఒడిస్సా రాష్ట్రం, పడువ, నందాపూర్‌కు చెందిన జగన్నాథ్ కముడి చదువుకుంటున్నాడు. ఒడిస్సా, కోరపుట్ ఫ్రూట్‌మార్కెట్ నుంచి పండ్లను తన బంధువైన జగన్నాథ్ కముడితో కలిసి తీసుకువచ్చి సుల్తాన్‌బజార్‌లో అమ్ముతుంటాడు. ఒడిస్సా నుంచి హాష్ ఆయిల్ (గంజాయి ఆకులతో తయారు చేసే మాదక ద్రవ్యం)ను తీసుకువచ్చి నగరంలో విక్రయించాలని పథకం వేసుకున్నారు. ఈనెల 15న కాసిరాం పంగి పండ్ల (సీతాఫలాలు) తో పాటు హాష్ ఆయిల్‌ను నగరానికి తీసుకువచ్చాడు. సీతా ఫలాలను సుల్తాన్‌బజార్‌లో విక్రయించాడు. జగన్నాథ్ కముడి ఫోన్ ద్వారా ఇచ్చిన ఆదేశాల మేరకు తన వద్ద ఉన్న 632.98 గ్రాముల హాష్ ఆయిల్‌ను విక్రయించేందుకు ఎల్బీనగర్, ఎన్టీఆర్ నగర్‌లోని కూరగాయల మార్కెట్ వద్దకు చేరుకున్నాడు. ముందే సమాచారం అందుకున్న ఎల్బీనగర్ పోలీసులు విక్రయించేందుకు వచ్చిన కాసిరాం పంగిని సోమవారం రాత్రి 8 గంటల సమయంలో అరెస్ట్ చేశారు. నిందితుడైన కాసిరాం పంగిని కోర్టులో హాజరు పరిచారు. మరో నిందితుడు జగన్నాథ్ కముడి పరారీలో ఉన్నాడు.

ప్రణిత్ కుటుంబానికి పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడు అడప రవి చిన్నకుమారుడు ప్రణిత్ కెనడా రివర్‌లో పడి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి ప్రణి త్ కుటుంబానికి సానుభూతి తెలిపి, పరామర్శించారు. మాజీ మంత్రితో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్ ఉన్నారు. - బడంగ్‌పేట

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్దచెరువు కొలను వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, సభ్యులు నాంపల్లి రామేశ్వర్ - మన్సూరాబాద్

గడ్డిఅన్నారం గౌడ బస్తీ వినాయకుని లడ్డూను రూ. 3,06,000 లకు దక్కించున్న వనస్థలిపురం వాసి బి.పాండు గౌడ్ - మలక్‌పేట

గడ్డి అన్నారంలో సాయిరాం సెలెక్షన్స్ నిర్వాహకులు నాగేశ్ జగన్మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉప్మా ప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం - మలక్‌పేట

మూసారాంబాగ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు దిగంబర్, ప్రధాన కార్యదర్శి పబ్బ యుగేందర్, కోశాధికారి గుండా శ్రీనివాస్, కార్యదర్శి వేణుగోపాల్ పులిహోర, సిరా ప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం - మలక్‌పేట

నిమజ్జనానికి వెళ్తున్న భక్తులకు అన్నదానం చేస్తున్న గడ్డిఅన్నారం భరద్వాజ కాంప్లెక్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, రఘు, భరద్వాజ చైతన్య, మేనేజర్ శివకుమార్ జైస్వాల్ - మలక్‌పేట

పులిహోరా పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ యాకుత్‌పురా ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డి - సైదాబాద్

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుందాం



మీర్‌పేటలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రభాత్ నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

బడంగ్‌పేట, సెప్టెంబర్17 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి మంగళవారం జాతీయ జెండా ఎగుర వేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ చందన చెరువు కట్టపై ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేశారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్ రెడ్డి, రామిడి రాంరెడ్డి, దిండు భూపేశ్ గౌడ్ పాల్గొన్నారు.

ఎల్బీనగర్, సెప్టెంబర్ 17 : తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుందామని చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్ ఆన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రభాత్ నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. తోట మహేశ్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సిగ్గుమాలిన చర్యగా అని విమర్శించారు. ఆత్మగౌరవం కోసం వేలాది ప్రాణత్యాగాలు, పోరాటాలు చేసి సాధించిన తెలంగాణను తిరిగి ఢిల్లీకి గులాములు, బానిసలుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయాస పడుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, శివప్రకాశ్, జయశ్రీ, పవన్, రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్, రవియాదవ్, విజయ్ పాల్గొన్నారు.

నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 17: నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించిన మహనీయులను స్మరించుకోవల్సిన అవసరం ఉందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దచెరువు, మన్సూరాబాద్ చౌరస్తాల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, నాయకులు ముత్యంరెడ్డి, పరాంకుశం రోహిత్, రాజవర్ధన్‌రెడ్డి, నవీన్, రాము, కవితారెడ్డి, చంద్రశేఖర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరుల పోరాట ఫలితమే ..

వనస్థలిపురం, సెప్టెంబర్ 17 : ప్రజల పోరాటం, త్యాగాల ఫలితంగా తెలంగాణ విమోచన జరిగిందని బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎస్కేడీ నగర్‌లో నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కొంతం నవకిశోర్ రెడ్డి, విష్ణువర్ధన్ రావు, బొమ్మ రఘురామ్ నేత, రాజిరెడ్డి, శ్రీధర్‌రావు, జైపాల్‌రెడ్డి, దేవిక, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు, సెప్టెంబర్ 17 : కొత్తగూడ గ్రామ పంచాయతీ వద్ద జాతీయజండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, నాయకులు బొక్క సంజీవరెడ్డి, సొడపు శేఖర్‌గౌడ్, బొక్క దేవేందర్‌రెడ్డి, క్రిష్ణయ్య, అంజయ్య, సుధాకర్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

కొత్తగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

కందుకూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్యక్రమంలో ..

మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి వెంకట్, ఎంపీడీఓ సరిత, ఎంపీఎచ్ఓ గీత, మండల పరిషత్ సిబ్బంది, అధికారులు, పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని 35 గ్రామ పంచాయతీల్లో ఆయా పంచాయతీల కార్యదర్శులు, జాతీయ జండాను ఆవిష్కరించారు.

ఇద్దరు పిల్లలతో వివాహిత అదృశ్యం

నాగోల్ పీఎస్ పరిధిలో అదృశ్యమైన భాగ్యలక్ష్మి, శ్రావణలక్ష్మి, గగనశ్రీ (ఫైల్)

మన్సూరాబాద్, సెప్టెంబర్ 17: ఇద్దరు పిల్లలతో కలిసి ఓ వివాహిత అదృశ్యమైంది. ఈ ఘటన నాగోల్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, కృషినగర్ కాలనీలో చింతపల్లి నరేంద్ర తన భార్య భాగ్యలక్ష్మి, కూతుర్లు శ్రావణలక్ష్మి, గగనశ్రీ తో నివాసముంటున్నాడు. నరేంద్ర ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. భాగ్యలక్ష్మి తరచూ.. ఫోన్లో మాట్లాడుతుండటంతో నరేంద్ర మందలించాడు. ఈ విషయాన్ని ఆమె తల్లి దండ్రులకు తెలిసి ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. ఈ నెల 16న ఉదయం 9 గంటలకు నరేంద్ర ఉద్యోగ నిమిత్తం బయటకు వెళ్లాడు. రాత్రి ఇంటికి రాగా భార్య, కూతుర్లు కనిపించలేదు. పరిసర ప్రాంతాలతో పాటు బంధుమిత్రుల ఇండ్లల్లో వెతికినా జాడ తెలియరాలేదు. ఘటన వెనుక ఓవ్యక్తిపై అనుమానం ఉందని నరేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి

వినాయక్‌నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో పూజలు చేస్తున్న భక్తులు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 17: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని విశ్వకర్మ స్వర్ణకార సంఘం హయత్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. పూజలకు హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధికి చెందిన విశ్వకర్మ స్వర్ణకార కుటుంబసభ్యులు హాజరయ్యారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు రాగిఫణి సతీశ్ కుమార్, ముఖ్య సలహాదారుడు పెరికేటి నాగరాజు చారి, అధ్యక్షుడు కొండోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కమ్మదనం సంతోష్‌చారి, కోశాధికారి చెన్నోజు కేశవాచారి, ఉపాధ్యక్షుడు మాచెర్ల బ్రహ్మాచారి, చొల్లేటి సురేశ్ చారి, కూరెళ్ల ప్రవీణ్ చారి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు చేపూరి యాదగిరి చారి, ప్రధాన కార్యదర్శి తుడిమిళ్ల ప్రవీణ్‌చారి, కోశాధికారి గుడికందుల బ్రహ్మాచారి, సభ్యులు కొల్లోజు విజయ్‌ప్రసాద్ పాల్గొన్నారు.